రాజీ కోసమే లోక్ అదాలత్

- మహబూబ్‌నగర్ జిల్లాజడ్జి పాపిరెడ్డి

మహబూబ్‌నగర్, జూన్ 8: రాజీకేసులకు లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందని, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్‌నగర్ జిల్లా జడ్జి పాపిరెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాద కేసులో మృతుడి కుటుంబానికి రూ.కోటి 3లక్షల పరిహారం చెల్లించాలని మహబూబ్‌నగర్ జిల్లా కోర్టు జడ్జి పాపిరెడ్డి శుక్రవారం తీర్పు వెల్లడించిన నేపథ్యంలో బీమా కంపెనీకి చెందిన స్టేట్ లీగల్ అధికారి శశాంక్, లీగల్ మేనేజర్ ఉదయరెడ్డి, కంపెనీ న్యాయవాది స్వదేశ్ బాధిత కుటుంబ సభ్యులకు పరిహారానికి సంబంధించిన డీడీని జడ్జి సమక్షంలో అందజేశారు. జిల్లా కోర్టులో క్రైమ్ నెంబర్ 150పై 20మెటారు బైక్ రోడ్డు ప్రమాదం కేసులో పార్థసారిథి అనే వ్యక్తి మృతి చెందాడు. ఈ ప్రమాదంపై జిల్లా కోర్టులో మృతుని భార్య అలివేల నష్ట పరిహారం కేసు వేశారు. ఈ మేరకు వాదనలు విన్న అనంతరం జిల్లా జడ్జి పాపిరెడ్డి శనివారం తీర్పును వెల్లడించారు. జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లా కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ 2068 కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించామని తెలిపారు.

సమయం వృథా చేసుకోవద్దు..

జడ్చర్లటౌన్, జూన్ 8: సివిల్, క్రిమినల్ కేసుల్లో ఇరుపక్షాలు రాజీకుదుర్చుకునేందుకు లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జడ్చర్ల ప్రిన్సిపల్ కోర్టు జడ్జి టి.లక్ష్మి అన్నారు. శనివారం జడ్చర్ల కోర్టులో లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్చర్ల ప్రిన్సిపల్ కోర్టు జడ్జి టి.లక్ష్మి లోక్‌అదాలత్ నుద్దేశించి మాట్లాడారు. సివిల్, క్రిమినల్ కేసుల్లో ఇరుపక్షాలు రాజీపడి లోక్‌అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. చిన్నచిన్న తగాదాలతో కోర్టుల చుట్టూ తిరిగి డబ్బు, సమయం వృథా చేసుకోవద్దన్నారు. రాజీపడే కేసుల్లో ఇరుపక్షాలు రాజీపడి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం జడ్చర్ల ప్రిన్సిపల్, అడిషనల్ కోర్టుల పరిధిలో మొత్తం 126 సివిల్, క్రిమినల్ కేసులతో పాటు బ్యాంకు సంబంధించిన 8 కేసులను పరిష్కరించారు. అలాగే రెండో తరగతి కోర్టు పరిధిలోని 157 డ్రంక్ అండ్ డ్రైవ్, అడ్మిషన్ కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ కోర్టు జడ్జి ముదాసిర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, లోక్‌అదాలత్ సభ్యులు ఇప్తేకార్, రమేశ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులు, కోర్టు, పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరిహారం డీడీని అందజేస్తున్న జిల్లా జడ్జి పాపిరెడ్డి

మాట్లాడుతున్న జడ్చర్ల ప్రిన్సిపల్ కోర్టు జడ్జి టి.లక్ష్మి

గోవులను అక్రమ రవాణా చేస్తే చర్యలు

- నారాయణపేట ఎస్పీ యోగేశ్ గౌతమ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ యోగేశ్ గౌతమ్

నారాయణపేట, జూన్ 8: గోవులను అక్రమంగా రవాణా చేసినా, వధించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ యోగేశ్ గౌతమ్ అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులు, పశువైద్యాధికారులు, వీహెచ్‌పీ నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందునా పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణా, అక్రమ వధను అరికట్టాలన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి గోవుల అక్రమ రవాణాను అడ్డుకునేందుకు జిల్లా పరిధిలో జిలాల్‌పూర్, కృష్ణ బ్రిడ్జి వద్ద చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, పశుసంవర్ధక శాఖ, ఆర్‌టీవో అధికారులు కలిసి ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని చెప్పారు. జిల్లాలోని కోస్గి, మద్దూర్ పశువుల సంతలో పశువుల రవాణాకు అనుమతి పత్రాలు తనిఖీ చేసి, అనుమతులు లేని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలన్నారు. పశువులను ఒకచోటు నుంచి మరోచోటుకు తరలించేందుకు పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం ఉండాలన్నారు. సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినవారి వివరాలు, పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణా అనుమతి పత్రాలు తీసుకోవాలన్నారు. రవాణా సమయంలో పశువులకు హాని తలపెట్టినా, హింసించినా, తరలించినా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో అనుమతి లేకుండా రవాణా చేస్తున్నట్లయితే 8712670399 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. బక్రీద్ పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. సమావేశంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, ఆర్‌టీవో మేఘాగాంధీ, సీఐలు శివశంకర్, చంద్రశేఖర్, రాజేందర్‌రెడ్డి, నర్సయ్య పాల్గొన్నారు.

ఎస్సెస్సీ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతం

నారాయణపేటరూరల్, జూన్ 8 : ఎస్సెస్సీ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు శనివారం ప్రశాంతంగా కొనసాగాయి. జిల్లా వ్యాప్తంగా రెండు పరీక్ష కేంద్రాల్లో ఫిజికల్ సైన్స్ పరీక్షలో 306మంది విద్యార్థులకు, 273 మంది పరీక్షలకు హాజరయ్యారని, 33 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 8: నేడు (ఆదివారం) నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఓఎంఆర్ విధానంలో పరీక్ష నిర్వహించనున్నారు. నిమిషం నిబంధన అమలు చేయనున్నారు. ఆభరణలు,ఎలక్ట్రానిక్ పరికారాలకు అనుమతి లేదు. మహబూబ్‌నగర్‌లోని మొత్తం 36 పరీక్ష కేంద్రాల్లో 15,199 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ద్వారా అన్ని కేంద్రాల వద్ద ప్రాథమిక చికిత్సకు ఏర్పాట్లు చేశారు.

కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

జడ్చర్లటౌన్, జూన్ 8: మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్, ఆర్టీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు డిమాండ్ చేశారు. మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం జడ్చర్లలోని జెడ్పీహైస్కూల్ మైదానంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌డబ్ల్యూఎఫ్ ఆర్టీసీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వీరాంజనేయులు, సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లెగోపాల్ ముఖ్యఅతిథులుగా పాల్గొని కార్మికులనుద్దేశించి మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పదేండ్లు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను(4) వేజ్ కోడ్‌లుగా మారుస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ సూచన మేరకు ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈనెల 16, 17 తేదీల్లో ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈనెల 26న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్మికుల వేతనాలు పెంచేవరకు కార్మికులందరూ సమిష్టిగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వెంకటేశ్, సత్తయ్య, కృష్ణ, మహేశ్, కేశవులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దేవరకద్ర రూరల్ (చిన్న చింతకుంట), జూన్ 8 : చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన పారిశుధ్య కార్మికుడు కుర్మన్న నాలుగు నెలల కిందట అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో తోటి కార్మికులందరూ కలిసి రూ.13వేలు పోగుచేసి బాధిత కుటుంబానికి అందజేశారు.

ఉర్సుకు ఏర్పాట్లు పూర్తి

దేవరకద్ర, జూన్ 8 : మండలంలోని జీన్గురాలలో ఉన్న బురాన్‌సాబ్ దర్గా ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా కమిటీ చైర్మన్ రమేశ్‌గౌడ్ శనివారం తెలిపారు. సోమవారం అశ్వంపై గంధాన్ని ఊరేగింపుగా గుట్టపై ఉన్న దర్గా వద్దకు తీసుకొచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

జడ్చర్లటౌన్, జూన్ 8: జడ్చర్ల మండలంలోని రామస్వామిగుట్టతండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త హీర్యానాయక్ అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, నాయకులు శంకర్‌నాయక్, ఇంతియాజ్, శ్రీకాత్, నర్సింహులు, అబ్దుల్లా, వీరాస్వామి, తౌర్యానాయక్ శనివారం హీర్యానాయక్ భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.

రామోజీకి నివాళి

నారాయణపేట టౌన్, జూన్ 8: హైదరాబాద్‌లో అతిపెద్ద రామోజీ ఫిలిం సిటీని నెలకొల్పి తెలుగోడి ఘనకీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి రామోజీరావు అని ఎస్పీ బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు ఓంప్రకాశ్ అన్నారు. శనివారం పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తా వద్ద టీడీపీ, ఎస్పీ బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గోపాల్‌యాదవ్, యాబన్నచౌదరి, భీమన్న, భోజప్ప, రమేశ్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం

నారాయణపేట టౌన్, జూన్ 8: కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం అన్నారు. శనివారం పట్టణంలోని భగత్‌సింగ్ భవనంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ, ఆశ, మున్సిపల్, మధ్యాహ్న భోజనం వర్కర్లు తదితర కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కిరణ్, కార్యదర్శి నరసింహ, ఉపాధ్యక్షుడు రాము, నాయకులు రామాంజనేయులు, ఈశ్వరయ్య, సుశాంత్, అబ్దుల్లా, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పటిష్టంగా అమలు చేయాలి..

ఊట్కూర్, జూన్ 8: ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకట్రామారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నిడుగుర్తిలో ఈనెల 10న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించతలపెట్టిన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కరపత్రాలను విడుదల చేశారు.

కార్మికులు బీమా చేసుకోవాలి..

భూత్పూర్, జూన్ 8 : కార్మికులు విధిగా బీమా చేసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ కోరారు. శనివారం భూత్పూర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పిడుగుపడి గొర్రెల కాపరి మృతి

మాగనూరు, జూన్ 8: పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి చెందిన ఘటన కర్ణాటక రాష్ట్రంలోని అలగాసూర గ్రామం శివారులో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకున్నది. మండలంలోని వర్కూరు గ్రామానికి చెందిన కురువ ఆనంపల్లి మాలప్ప(60), మక్తల్ మండలానికి చెందిన బట్టి వెంకటి, కురువ కర్ని ఆశప్పకు చెందిన గొర్రెలు సుమారు600కు పైగా ఉండడంతో వాటి కాపలా కోసం మాలప్ప వెళ్లాడు. కర్ణాటక రాష్ట్రంలోని మాన్వి తాలూకా అలగాసూర గ్రామ శివారులో గొర్రెలు నిలుపుకొని ఉండగా సాయంత్రం 6గంటల సమయంలో పిడుగులతో కూడిన వర్షం కురిసింది. ఈ క్రమంలోనే మాలప్ప ఉండే స్థలంలో పిడుగుపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మాలప్పకు కుమారుడు ఉన్నాడని, బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ సర్పంచ్ మల్‌రెడ్డి అధికారులను కోరారు.

స్థలం కేటాయించాలి

మక్తల్, జూన్ 8: మక్తల్ పట్టణంలో విశ్రాంత ఉద్యోగుల కోసం భవన నిర్మాణానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మండలాధ్యక్షుడు బి.గోపాలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మక్తల్‌లో విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కొనసాగుతున్న 'బడిబాట'

లింగంపల్లిలో విద్యార్థులను బడిలో చేర్పిస్తున్న ఉపాధ్యాయులు

దేవరకద్ర, జూన్ 8 : మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. అనంతరం సీఆర్పీలు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్‌ను శనివారం పంపిణీ చేశారు.

జడ్చర్ల మండలంలో..

జడ్చర్లటౌన్, జూన్ 8: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలనుసారంగా జయశంకర్ బడిబాట కార్యక్రమంలో జడ్చర్ల మండలంలో విస్తృతంగా కొనసాగుతున్నది. మండల పరిధిలోని గంగాపూర్, నెక్కొండ, శిఖర్‌గాన్‌పల్లి, చర్లపల్లి, గొల్లపల్లి, పోలేపల్లి గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికెళ్లి బడిఈడు పిల్లలను సర్కారు బడుల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. గొల్లపల్లిలో జడ్చర్ల ఎంఈవో మంజులాదేవి బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు.

యూనిఫాం, పాఠ్యపుస్తకాలు పంపిణీ..

జడ్చర్ల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలకు యూనిఫాంలు, పాఠ్యాపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జడ్చర్లలోని మహిళా సమాఖ్య భవనంలో శనివారం హెచ్‌ఎంలకు జడ్చర్ల ఎంఈవో మంజులాదేవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ మాల్యనాయక్, ఏపీఎం కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఈశ్వర్,స్వర్ణ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బడిబాటలో ఉపాధ్యాయులు..

భూత్పూర్, జూన్ 8 : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు, సీఆర్పీలు ఇక్రమ్, ఠాగూర్, నాగేందర్ పాల్గొన్నారు.

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్య

కృష్ణ, జూన్ 8 : కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పించి, మెరుగైన విద్యను అందిస్తున్నామని ఇన్‌చార్జ్ హెచ్‌ఎంలు శంకర్, రాంరెడ్డి అన్నారు. బడిబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల బంగారు భవిష్యత్ కోసం అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాల్లో చేర్పించాలని కోరారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృషిద, శోభరాణి, అంగన్‌వాడీ టీచర్ కమల తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల అందజేత

మిడ్జిల్, జూన్ 8: మండల కేంద్రంలో ఎంఈఆర్‌సీ వద్ద కేజీబీవీ బాలికల పాఠశాల, వస్పుల్, వేముల, మిడ్జిల్, కొత్తపల్లి, కొత్తూర్, వల్లబురావుపల్లి తదితర గ్రామాల పాఠశాల ఉపాధ్యాయులకు ఎంఈవో మంజూలదేవి పుస్తకాలు అందజేశారు. 12న పాఠశాలల పునఃప్రారంభం నాటికి ప్రతి విద్యార్థికి ఉచితంగా పుస్తకాలు అందించాలని సూచించారు.

నిడుగుర్తిలో బడిబాట ర్యాలీ

ఊట్కూర్, జూన్ 08 : బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిడుగుర్తిలో శనివారం యూపీఎస్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బడి ప్రాముఖ్యతను గ్రామస్తులకు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎలాంటి ఫీజు లేకుండా అడ్మిషన్‌లు కల్పిస్తామని, ఏడాదికి ఉచితంగా రెండు జతల దుస్తులు, సన్న బియ్యంతో వండిన ఆహారాన్ని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సలాం, పద్మ, సుజాత, సునీత, వెంకటప్ప, లియాఖత్ పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, జూన్ 8: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కొనసాగుతోంది. ఈ సందర్భంగానే ఆయా గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరిగి బడీడు పిల్లలను బడిలో చేర్పించారు. లింగంపల్లిలో మాజీ ఎంపీపీ శీనయ్య ఉపాధ్యాయులతో పాటు బడిబాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరకద్ర : పాఠ్య పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

నిడుగుర్తిలో ర్యాలీ నిర్వహిస్తున్న యూపీఎస్ విద్యార్థులు

నిన్న ఇంటర్ ఫలితాలలో అక్షర ప్రభంజనం
నేడు నీట్ ఫలితాలలో అక్షర జయభేరి

• కోచింగ్ తీసుకున్న 21 మందిలో 5 గురికి MBBS సీట్లు సాధించిన సంస్థ
• మెంటర్ పద్ధతిలో విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ
552/720 సనాఫాతిమా
Reg.No.240410021484
IPE-2024 I Year B.PCలో
437/440 436/440 436/440 436/440
Longterm Classes Start from:10-6-2024
అక్షర జూనియర్ కళాశాల
IIT-JEE/NEET ACADEMY
రిలయన్స్ మార్ట్ పైన, న్యూటౌన్, మహబూబ్‌నగర్
9704411150, 9704611150

బహిరంగ ప్రకటన
తేది:08-06-2024
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు అయిన (1) మహమ్మద్ ఖాజ ముఖీముద్దీన్ తండ్రి లేట్ ఖాజ మొహినొద్దిన్, నివాసము తెలంగాణ చౌరస్తా, మహబూబ్‌నగర్, మరియు (2) మహమ్మద్ షఫీ తండ్రి అబ్దుల్ గఫ్ఫార్ సాబ్, నివాసము: ఇంటి నెం.10-23, కావేరమ్మపేట, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారి తరపున జారీచేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము మాచారము గ్రామ శివారులో గల భూమి సర్వే నెం. 77 లో ప్లాట్ల మొత్తము విస్తీర్ణము 7990 చ.గజములను కొనుటకు నిర్ణయించుకొని ఇట్టి ప్లాటు యజమానులకు (1) మహమ్మద్ ఆఫ్రాజ్ తండ్రి యం.డి. నజీర్ అహ్మద్ (2) యం.డి జహీర్ తండ్రి లేట్ యం.డి ఖదీర్ మరియు (3) మహమ్మద్ జాకీర్ అహ్మద్ తండ్రి మహమ్మర్ బషీర్ అందరి నివాసము కావేరమ్మపేట, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా, పై తెలిపిన ప్లాట్లను నా క్లయింటుకు గతంలో విక్రయించినారు మరియు బయానగా నగదూ రూపాయలు తీసుకొని ప్లాట్ల విక్రయ ఒప్పంద పత్రము వ్రాయించియిచ్చినారు. ఒప్పందము ప్రకారము మిగిలా విక్రయ ధనము తీసుకొని రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా నా క్లయింటు కోరినప్పటికినీ, మిగతా విక్రయ ధనము తీసుకొనకుండా అట్టి ప్లాట్లను, ప్లాట్ల యజమాని ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నములు చేయుచున్నారని తెలిసినది. కావున సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, పైన తెలిపిన ప్లాట్లను ఇతరులు ఎవరైన కొనుటకు ప్రయత్నించిన, అట్టి ప్లాట్లపై ఎలాంటి లావాదేవీలు జరిపిన అవి చెల్లనేరవని మరియు నా క్లయింటు తీసుకొనబోవు చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురని, లావాదేవీలు జరిపి ఇతరులు మోసపోకూడదని తెలియజేస్తూ హెచ్చరించనైనది.
శంకర్ నారాయణ న్యాయవాది, MBA, LL.B., న్యాయవాది.
చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా . ఫోన్ నెం.9849573451

బహిరంగ ప్రకటన
తేది:08-06-2024
ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు ఖాజా రియాజుద్దిన్ తండ్రి ఖాజా కలీముద్దిన్, వృత్తి వ్యాపారము, నివాసము: బాదేపల్లి గ్రామము, జడ్చర్ల మండలము, మహబూబ్‌నగర్ జిల్లా గారి తరపున జారీచేయు బహిరంగ ప్రకటన ఏమనగా, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మండలము, బురెడ్డిపల్లి గ్రామ శివారులో గల భూమి సర్వే నెం.1/ఆ, 1/ఆ, 2/ఆ, 2/ఇ లోగల ప్లాట్ నెం. 73 విస్తీర్ణము 150-00చ. గజములు గల ప్లాట్ సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంటు నెం. 3781/2008 గలదు. ఇప్పుడు నాక్లయింటు వద్ద ఈ లింక్ డాక్యుమెంటు లభ్యముగా లేదు. ఇట్టి విషయమై తగు చర్య నిమిత్తం సంబంధిత పోలీసు వారికి దరఖాస్తు ఇవ్వగా "Missing Certificate" ఇచ్చియున్నారు. కావున తెలియజేయునది ఏమనగా ఇట్టి ప్లాటు పై ఎవరికైన వ్యక్తులు, సంస్థలు, ఏజెన్సీలు, తదితరములు ఏమైనా అభ్యంతరాలు, హక్కులు, క్లెయిములు ఉన్నయెడల క్రింది చిరునామాలో (7) రోజులలో తమ అభ్యంతరాలను, హక్కులను తగు దస్తావేజులతో సంప్రదించగలరు. మరియు ఎవరికైన అట్టి దస్తావేజు దొరికినచో క్రింది చిరునామాలో ఇవ్వగలరు. భవిష్యత్తులో వచ్చు ఏదేని న్యాయపరమైన చిక్కులు, వివాదాలు నివారించుటకు ఇట్టి బహిరంగ ప్రకటన జారీ చేయునైనది.
పై కనబరచిన ప్లాటు యొక్క హద్దులు:-
తూర్పు : 25 ఫీట్ల రోడ్డు, పడమర : ప్లాట్ నెం. 61/1,
ఉత్తరము : ప్లాట్ నెం. 166, దక్షిణము : ప్లాట్ నెం. 83
శంకర్ నారాయణ న్యాయవాది, MBA, LL.B., న్యాయవాది.
చంద్రా గార్డెన్ కమాన్ దగ్గర, బాదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా . ఫోన్ నెం.9849573451

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
AT:MAHABUBNAGAR
ARBITRATION CLAIM PETITION
NO. 52 of 2024
Between:
KAPIL CHIT (HYDERABAD)PVT, LTD, Mahabub nagar 3 Branch, Represented by its Legal Officer Sri.M.Srinaiah. .....DISPUTANT
AND
Anupa Chinna Anjaneyulu & Others ....OPPONENTS No: 3
NOTICE
1. A.Chinna Anjaneyulu, S/o: Rama swamy, Age: 42 Years, Occ: IT Returns Surety, R/o: H.No: 6-30/B/1, Narsingapur, Bhoothpur, Mahabubnagar Dist. Ph: 9000917716
2.G.Raju,S/o:G.Chinna Narsaiah, Age: 33 Years, Occ: Secondary Grade Teacher MPPS Agaram, MP Ghanpur Emp: 1759923, R/o: H.No:4-343,SC Colony, Bhoothpur, Mahabub nagar Dist. Ph: 99480 18058
3.A.Ramanjaneyulu, S/o: Shanthaiah, Age : 26 Years, Occ: IT Returns Surety, R/o:H.No: 5-31/A, Narsingapur, Bhoothpur, Mahabub nagar Dist. Ph: 9440430162
4. Balaraju, S/o: Balaiah, Age: 54 Years, Occ: Office Subordinate at I & CAD Irrigation Sub Division-1 at Mahabub nagar, Emp: 1708648, R/o: H.No: 14-3-AY 0007, Ayodhya Nagar, Mahabubnagar Dist. Ph: 9603879566
5 A.Chennamma, W/o:A.Chinna Anjaneyulu, Age:37 Years, Occ:PS Wife Surety, R/o: H.No:6-30/B/1, Narsingapur, Bhoothpur, Mahabubnagar Dist. Ph: 9000917716 .... OPPONENTS No: 3
Where as the above Disputant have filed above Arbitration case. Against you and another by Disputant in Form No. XVII, Chapter XII and Section 64 of the Chit Funds Act, 1982 & Rule 45 of the T.S. Chit Fund Rules 2008. The said case stands posted on 22-06-2024 for your appearance . You are hereby directed to appear before the above Registrar on said date at 11-00 a. m. either in person or through Advocate, in default the matter will be decided on the material available on record.
// BY ORDER OF THE SUB- REGISTRAR OF CHITS //
Date: 07-06-2024
Counsel for Disputant
Sd/- MOHAMMED.AVEZ, Advocate
H.No:1-6-61/F, Palsab Gutta, Mahabub nagar (Cell:9848234978)

BEFORE THE HON'BLE SUB REGITRAR OF CHITS (O/o DISTRICT REGISTRAR OF REGISTRATION OF CHITS)
AT:MAHABUBNAGAR
ARBITRATION CLAIM P